నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# కరీంనగర్
మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

## చెయ్యి గుర్తుకు ఓటేస్తే
# టార్చ్ లైట్ కొనాల్సిందే

..వివరాలు 16లో

- కరెంటుపై రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు
- బీఆర్ఎస్‌కే పూర్తిస్థాయిలో ప్రజల మద్దతు
- సూక్ష్మ ప్రణాళికతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం
- బీఆర్ఎస్ కార్యకర్తలు వారియర్స్‌లా పని చేయాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- షానగర్‌లో రామడుగు, చొప్పదండి మండలాల బూత్ కమిటీల సమావేశానికి హాజరు
- పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



గంగాధర: కురిక్యాలలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, పక్కన అభర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

'రానున్న ఎన్నికల్లో తప్పిపోయి చెయ్యి గుర్తుకు ఓటేస్తే మళ్లీ టార్చ్ లైట్ కొనుక్కునే దుస్థితి వస్తుంది. 10 హెచ్‌పీ మోటర్‌తో మూడు గంటల్లో మూడెకరాలు పారించవచ్చని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంటున్నడు. అసలు తెలంగాణలో ఎక్కడైనా రైతులు అంత పెద్ద మోటర్లు వాడుతున్నరా..? 3, 5 హెచ్‌పీ మోటర్లకు మించి వాడడం లేదు. 10 హెచ్‌పీ కొనాలంటే రైతులకు ఆర్థిక భారం అవుతుంది. ఈ మాత్రం కరెంటుపై కనీస అవగాహన లేకుండా రేవంత్ మాట్లాడుతున్నడు. అలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దు' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. సోమవారం రామడుగు మండలంలోని షానగర్ లక్ష్మి గార్డెన్స్‌లో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలం కురిక్యాలలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో గంగాధర, బోయినపల్లి మండలాల బూత్ కమిటీల సమావేశాలకు బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌తో కలిసి హాజరై మాట్లాడారు.

**- చొప్పదండి, నవంబర్ 13**

## 13 నియోజకవర్గాలు..
# 31,80,821
## మంది ఓటర్లు






- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా పెరుగుదల
- కొత్తగా 3,93,272 మంది ఓటర్లు
- నెల రోజుల్లోనే 68,538 మంది నమోదు
- ఈ నెల పదో తేదీనే తుది జాబితా విడుదల
- పదకొండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికం

వివరాలు 2లో..



అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ తాజాగా తుది ఓటరు జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోని పదమూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 31,80,821 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. ఆ లెక్కన చూస్తే.. గత ఎన్నికకు, ఈ ఎన్నికకు భారీగా పెరుగుదల కనిపిస్తున్నది. 2018తో పోలిస్తే కొత్తగా 3.93 లక్షల పైచిలుకు ఓటర్లు నమోదు కాగా, గతంలో ఒక ఎన్నికకు మరో ఎన్నికకు మధ్య రెండు లక్షలకు మించి ఓటర్లు పెరిగిన దాఖలాలు లేవని స్పష్టమవుతున్నది. ఈసారి కరీంనగర్, రామగుండం మినహా మిగిలిన పదకొండు నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికంగా ఉన్నట్టు తేలింది. అయితే, తుది జాబితా రావడం, నామినేషన్ల పరిశీలన ముగియడంతో అంతటా రాజకీయ వేడి కనిపిస్తున్నది.

**- కరీంనగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## యాభై ఏళ్ల దరిద్రమా..?
# పదేళ్ల అభివృద్ధా..?
## ఏది కావాలో ప్రజలో ఆలోచించాలి



- బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే పెన్షన్లు, కరెంట్, నీళ్లు మాయం
- అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి
- తెలంగాణను దోచుకునేందుకు ఆంధ్రోళ్ల కుట్రలు
- బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- కొత్తపల్లి మండలం చింతకుంటలో విస్తృత ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

కొత్తపల్లి: చింతకుంటలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

..వివరాలు 16లో

'యాభై ఏళ్ల పాటు మనం అనుభవించిన దరిద్రం మళ్లీ కావాలా..? లేదా పదేళ్లలో జరిగిన అభివృద్ధి కావాలా? ఏది కావాలో ప్రజలే ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు, నీటి గోసలు తప్పవు. అదే బీఆర్ఎస్‌కు పట్టం గడితే గతంలో కన్నా రెట్టింపు అభివృద్ధి జరుగుతుంది. ఇక మీరే నిర్ణయం తీసుకోవాలి. పనిచేసే వాళ్లను ఆశీర్వదించాలి' అంటూ బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. సోమవారం ఆయన కొత్తపల్లి మండలం చింతకుంటలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలుకగా, ఆయన గ్రామ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మీ కండ్ల ముందు మీలో ఒకడిగా ఉన్న తనను దీవించాలని విజ్ఞప్తి చేశారు.

**- కొత్తపల్లి, నవంబర్ 13**

..వివరాలు 16లో

## కవ్వంపల్లికి స్వగ్రామంలో షాక్

- కాంగ్రెస్‌కు బైబై.. బీఆర్ఎస్‌కు జై
- ఎమ్మెల్యే రసమయి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 200 మంది కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్ నాయకుడికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్



కమలాపూర్: ఉప్పల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

## ముదిరాజ్‌లకు
# అండగా ఉంటా

- ఆత్మీయ సమ్మేళనంలో మండలి విప్, బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి
- బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పల్ ముదిరాజ్‌లు

..వివరాలు 16లో